శని వారం

04-11-2023

సంపుటి - 08,

సంచిక - 379

పేజీలు - 4

వెల రూ. 5/-

Telangana

Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole


## 7,11 తేదీల్లో తెలంగాణకు ప్రధాని మోడీ



**హైదరాబాద్, నవంబర్ 3 (సమ సమాజం):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 7 , 11 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు రానున్నారు. 7న బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైదరాబాద్ లో 'బీసీల ఆత్మగౌరవ సదస్సు' జరగనుంది. 11న సికింద్రాబా ద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉప కులాల 'విశ్వరూప మహాసభ' జరగనుంది. ఈ రెండు సభలకు చీఫ్ గెస్టుగా మోదీ రానున్నారు. రోల వ్యవధిలో ప్రధాని 2 సార్లు హైదరాబాద్ కు రానుండడంతో ఆయన సభ ఏర్పాట్లపై

5వ పేజీలో...

## తెలంగాణలో సోదాల రాజకీయం

### కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో ఐటీ సోదాలు

### పలువురికి అదాయ పన్ను శాఖ అధికారుల నోటీసలు

హైదరాబాద్,నవంబర్3(ఆర్ఎన్ఎ): ఎన్నికల కాక మీదున్న తెలంగాణలో.. కొత్తగా సోదాల రాజకీయం మొదలయింది. ఇంత వరకూ రోడ్లపై వాహనాల తనిఖీలు జరుగుతుండగా.. ఇప్పుడు కొత్తగా ఆదాయ పన్ను శాఖ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. దీంతో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. ఇంతకూ ఐటీ రైడ్స్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయం ఉందా..? సోదాలపై ఈసీ ఏమంటోంది..? ఇదే అంశం రాష్ట్ర వ్యాప్తంగా సెన్సేషనల్‌గా మారింది. తెలంగాణలో ఎన్నికల రాజకీయం వేడెక్కుతోంది. ప్రధాన పార్టీలు నువ్వా నేనా అనే స్థాయిలో బరిలో పోటీ పడుతున్నాయి. ఇదే సమయంలో రాష్ట్రంలో జరుగుతున్న ఐటీ దాడులు కలకలం రేపుతున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్ధులతో పాటు పలువురు నేతల ఇళ్లలో సోదాలు జరిగాయి. మహేశ్వరం హస్తం పార్టీ అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డితో పాటు బడంగ్?పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నేత లక్ష్మారెడ్డి నివాసాల్లో తనిఖీలు చేశారు ఇన్‌కమ్ టాక్స్ అధికారులు. దాదాపు 3 కోట్ల రూపాయలను సీజ్ చేశారు. కేఎల్ఆర్ ఇంట్లో రూ. కోటి, లక్ష్మారెడ్డి ఇంట్లో రూ. 2 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోసమే డబ్బు సమకూర్చినట్టు గుర్తించిన అధికారులు, ఈ మేరకు పలు కీలక డాక్యుమెంట్లను కూడా

## ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదల




**హైదరాబాద్, నవంబర్ 3 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ కూడా షురూ అయింది. ఈ నెల 10 వరకు నామపత్రాలను స్వీకరిస్తారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 గంటల

5వ పేజీలో...

## కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టారా

- నైతిక బాధ్యత వహిస్తూ సీఎం రాజీనామా చేయాలి
- ప్రాజెక్టు కుంగిన వెంటనే జల్‌శక్తి శాఖకు ఫిర్యాదు చేశా
- నేడు కాళేశ్వరం ప్రాజెక్టు పర్యటనకు వెళ్తాం
- రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 3 (సమ సమాజం):** రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఇవాళ్టి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని ఉద్ధృతం చేసే ప్రణాళికలో భాగంగా హైదరాబాద్?లో ఏర్పాటు చేసిన

5వ పేజీలో...

# ఈటల ఎవరినీ ఎదగనివ్వలే

### కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశాలు మెండుగా ఉంటాయి

### ఏదో తమాషాకు అభ్యర్థులను బరిలో దింపే పార్టీ మాది కాదు : సిఎం కెసిఆర్

- 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- వ్యవసాయాన్ని పండగ చేసి చూపాం
- రైతులకు రుణబాధ లేకుండా రైతుబంధు అమలు
- రైతులకు గుదిబండగా ఉన్న అన్నిరకాల శిస్తులు రద్దు చేసాం
- ధరణిని వద్దంటున్న వారిని బంగాళాఖాతంలో కలపాలి
- ఎన్నికలయ్యాక రుణమాఫీని పూర్తిగా అమలు చేస్తాం
- బీడీకార్మికుల వ్యథ చూసే పెన్షన్లు ఇస్తున్నాం
- కోరుట్ల సభలో సిఎం కెసిఆర్ వెల్లడి





**హైదరాబాద్, నవంబర్ 3 (సమ సమాజం):** ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్ ఎవ్వరిని ఎదగనివ్వలేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బండా ప్రకాశ్ ముదిరాజ్ లాంటి వాళ్లను పార్టీలోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చామని, కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశాలు ఉంటాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను సీఎం కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించి, గులాబీ కండువా కప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌ను ఎంపీ చేసుకున్నాం. ఆ తర్వాత ఎమ్మెల్సీ చేసుకున్నాం. ఇప్పుడు మండలి వైస్ చైర్మన్‌గా నియమించుకున్నాం. మీకు రాజకీయాలు తెలుసు.. మనకున్నవి మొత్తం 119 సీట్లు.. అందులో ఏడు మనవి కావు. మనకున్నది కేవలం 112 సీట్లు. ఆ సీట్లలో పెట్టిన వ్యక్తి పక్కా గెలవాలి. ఏదో తమాషాకు అభ్యర్థిని బరిలో దింపి, ఆ సీటును కోల్పోయి, పార్టీకి నష్టం చేకూర్చేవడం రాజకీయం కాదు. ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో అందరం కలిసి కూర్చుందాం. ఎన్టీ రామారావు పీరియడ్‌లో లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసి సాధించాం. దాంతో కొంత మంది రాజకీయ నాయకులు ఎదిగారు. రాజకీయంగా రాబోయే రోజుల్లో చాలా పదవులు ఉంటాయి. చాలా అవకాశాలు ఉంటాయి. ముదిరాజ్ సామాజిక వర్గం పెద్దది కాబట్టి ఆ వర్గం నుంచి మనం నాయకులను తయారు చేసుకోవాలి. జిల్లాకు ఒకరిద్దరిని తయారు చేసుకుంటే పార్లమెంట్‌కు పెట్టుకోవచ్చు.. అసెంబ్లీకి పెట్టుకోవచ్చు. ఎమ్మెల్సీలు కూడా కావొచ్చు.. అలా చాలా అవకాశాలు ఉంటాయి. రాజేందర్ అటు పోయినా.. పెద్ద మనిషి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీలో చేరడం మంచి పరిణామం అని సీఎం కేసీఆర్ అన్నారు.

## ఢిల్లీలో పెరిగిన కాలుష్యం..స్కూళ్లు మూసివేత



**న్యూఢిల్లీ, నవంబర్ 3 (సమ సమాజం):** పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా ఢిల్లీలోని అన్ని ప్రభు త్వ, ప్రైవేట్ ప్రాథమిక పాఠశాలలను వచ్చే రెండు రోజుల పాటు మూసివేయనున్నట్లు ముఖ్యమం త్రి అరవింద్ కేజ్రీవాల్ నవంబర్ 2న రాత్రి ప్రకటించారు. జాతీయ రాజధానిలో కాలుష్య స్థాయిలు ఈ సీజన్‌లో మొదటిసారిగా తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశించాయి. దీంతో రాబోయే రెండు వారాల్లో మరింత పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. 'ఎక్స్'లో పోస్టు చేసిన అరవింద్ కేజ్రీవాల్.. 'పెరుగుతున్న కాలుష్య స్థాయిల దృష్ట్యా, ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక

5వ పేజీలో...

## మొదలైన నామినేషన్ల ప్రక్రియ

### ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా ప్రచారం చేయాలని వినతి

- రైతుబంధుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదు
- ఇప్పటి వరకు 137 కేసులు నమోదు
- సీఈవో వికాస్‌రాజ్ వెల్లడి



**హైదరాబాద్, నవంబర్ 3 (సమ సమాజం):** రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్? జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైందని తెలంగాణ సీఈవో వికాస్?రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా ఎలాంటి నియమాలు పాటించాలో వివరించారు. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని చేయాలని సూచించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 362 కేసులు, 256 ఎఫ్ఐఆర్?లు నమోదు అయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 137 కేసులు నమోదైనట్లు తెలిపిన సీఈవో.. అందులో 13 బీఆర్ఎస్, 16 కాంగ్రెస్, 5 బీజేపీ, 3 బీఎస్పీ సంబంధిత కేసులు ఉన్నట్లు చెప్పారు. సీవిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 2,487 ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన.. ప్రగతిభవన్?కు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల విషయమై ఈసీకి నివేదిక పంపినట్లు వివరించారు. శుక్రవారం వచ్చిన నోటిఫికేషన్?తో నామినేషన్లు ప్రారంభం అయ్యాయని, ఆదివారం మినహా మిగతా రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారని సీఈవో పేర్కొన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్ఠంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చని అయితే డిపాజిట్ మాత్రం ఒక్కదానికే చెల్లించాలని తెలిపారు. అభ్యర్థులు అఫిడవిట్?లో అన్ని కాలమ్స్ తప్పనిసరిగా నింపాలని సీఈవో స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా చోట్ల 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ రెండో తేదీ వరకు రాష్ట్రంలో 3 కోట్ల

5వ పేజీలో...

## రెండు వేల నోట్లు ఉన్న వారికి ఆర్బీఐ బంపరాఫర్




**న్యూఢిల్లీ, నవంబర్ 3 (సమ సమాజం):** రూ.2వేల నోట్ల మార్పిడిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీ ఐ) ప్రజలకు మరో ఆఫర్‌ను ప్రకటించింది. ఈ నోట్లున్నవారు వాటిని ఇన్సూర్డ్ పోస్టులో సూచించిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపితే అక్కడ మార్చి అంతే విలువైన ఇతర కరెన్సీ నోట్లను వారివారి ఖాతాల్లో తామే జమ చేస్తామని కేంద్ర బ్యాంక్ స్పష్టం చేసింది. అలాగే ట్రిపుల్ లాక్ (టీఎల్ఆర్) ఫామ్ సౌకర్యాన్నీ కల్పించింది. ఇన్సూర్డ్ పోస్ట్,

3వ పేజీలో...

## జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి

### గట్టిగా రంగంలోకి దిగితే జగ్గారెడ్డి పారిపోతాడు : మంత్రి హరీశ్‌రావు



**సంగారెడ్డి, నవంబర్ 3 (సమ సమాజం):** కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి హరీష్‌రావు విమర్శల వర్షం కురిపించారు. సంగారెడ్డిలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని

3వ పేజీలో...

## మందు, డబ్బు లేకుండా ఎన్నికల్లోకి వెళ్లదాం

- పార్టీలకు రేవంత్‌రెడ్డి పిలుపు
- మేడిగడ్డ కుంగాయని అధికారులే ఒప్పుకున్నారు
- సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ : రేవంత్‌రెడ్డి

5వ పేజీలో...



## ఆ నాడు ఇచ్చిన మాటకే గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నా : ఈటల రాజేందర్

**సిద్దిపేట, నవంబర్ 3 (సమ సమాజం):** గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. దమ్ముంటే రాజీనామా చేసి గెలిచి చూపించాలని కేసీఆర్ అంటే.. రాజీనామా చేసి గెలిచి చూపించానన్నారు. హుజురాబాద్



5వ పేజీలో...

## బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ముగిసిన ఐటీ సోదాలు



**హైదరాబాద్,నవంబర్3(సమసమాజం):** బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నగదు, పలు కీలక పత్రాలను అధికారులు తీసుకెళ్లారు. పారిజాతతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లపై ఐటీ అధికారులు గురువారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, పారిజాత ఇంటి నుంచి అధికారులు అర్ధరాత్రి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా రూ.8 లక్షల నగదు, కొన్ని పత్రాలు తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా ఈ నెల 6న ఐటీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు జారీచేశారు. వ్యాపార లావాదేవీలకు పన్ను ఎగవేత జరిగినట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేయాలనుకున్న విషయం తెలిసిందే. కాగా, హహేశ్వంరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసంతోపాటు, రిలయ్ ఎస్టేట్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీప బంధువు, రియల్టర్ గిరిధర్ రెడ్డి ఇండ్లపై కూడా దాడులు జరిగాయి. ఇక కేఎల్ఆర్ ఇంట్లో ఐటీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహిస్తున్నారు.

## పేద, మధ్యతరగతి ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో భరోసా : మంత్రి జగదీశ్‌రెడ్డి



**సూర్యపేట,నవంబర్3(సమసమాజం):** పేద, మధ్యతరగతి ప్రజలకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టో భరోసా అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష అని చెప్పారు. ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా సూర్యాపేటలో తన సతీమణి సునితతో కలిసి మంత్రి జగదీశ్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్‌కు వేసిన ఓటు కోట్లాది రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని చెప్పారు. కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ల పెంపు, దివ్యాంగులకు రూ.6 వేల పెన్షన్, రైతుబంధు రూ.16 వేలు, అగ్రవర్ణ పేదలకు గురుకులాలు, కేసీఆర్ ఆరోగ్యరక్షకు రూ.15 లక్షలు, సౌభాగ్యలక్ష్మి రూ.3 వేలు, మహిళలకు జీవనభృతి, రూ.4 వందలకే గ్యాస్ సిలిండర్, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు.

## అమెరికాలో ఖమ్మం విద్యార్థికి కత్తిపోట్లు

### పరిస్థితి విషమం.. ఇంకా కోమాలోనే



**వాషింగ్టన్,నవంబర్3(సమసమాజం):** అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో కత్తిపోట్లకు గురైన ఖమ్మం జిల్లా విద్యార్థి వరుణ్ రాజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది. లూథరన్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్‌సపోర్టుపై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై అమెరికా ఆందోళన వ్యక్తంచేసింది. ఈ క్రూరమైన దాడి తమను తీవ్రంగా కలచివేసిందని, అతడు త్వరగా కోలుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఆకాంక్షించారు. ఈ కేసుపై ఏవైనా సందేహాలుంటే స్థానిక చట్టాలను కూడా పక్కనపెడుతామన్నారు. దాడి అనంతరం నిందితుడిని అరెస్టు చేశామని, అతనిపై హత్యాయత్నం కేసు నమోదుచేశామని వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లా మామిళ్లగూడెంకు చెందిన 24 ఏండ్ల పుచ్చా వరుణ్ రాజ్ అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. రోజూలాగే అక్టోబర్ 31న జిమ్‌కు వెళ్లిన వరుణ్.. తిరిగి ఇంటికి వెళ్తుండగా ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అయితే తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## కల్లు కంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో దాడులు

**హైదరాబాద్, నవంబర్3(సమసమాజం):** హైదరాబాద్ వ్యాప్తంగా కల్లు కంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో దాడులు నిర్వహిస్తోంది. 69 కల్లు కంపౌండ్లను నార్కోటిక్ బ్యూరో సీజ్ చేసింది. కృత్రిమ కల్లును తయారు చేసి విక్రయిస్తున్నట్టు సమాచారం అందడంతో అధికారులు ఈ దాడులు నిర్వహించారు. అల్ఫాజోలం, నిమ్మ ఉప్పు, మినప్పిండితో కృత్రిమ కల్లు తయారు చేస్తున్నట్టు అధికారులు గుర్తించారు. పోలీసులు, నార్కోటిక్ బ్యూరో సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. కల్లు కంపౌండ్లలో సేకరించిన శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కృత్రిమ కల్లుపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావటంతో సోదాలు జరిపారు.

## నిరంకుశ పాలనను అంతమొందించాలి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం,నవంబర్3(సమసమాజం):** ఈ నెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేశానని, సోనియా, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆశీస్సులతో ఖమ్మం అభ్యర్థిగా నామినేషన్ వేశానని తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ సందర్బంగా శుక్రవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధునిక ఖమ్మం రూపశిల్పిగా ఖమ్మం ప్రజానీకం ఆకాంక్షల కోసం పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని సోనియా గాంధీ రుణం తీర్చుకుకుందామని పిలుపిచ్చారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు తెలంగాణకు మంచి భవిష్యత్ అని, నిరంకుశ అవినీతి, అప్రజా స్వామికపాలనకు వ్యతిరేకంగా ఖమ్మం తో పాటు యావత్ తెలంగాణ ప్రజానీకం చారిత్రక తీర్పు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు

## అభివృద్ధికికే పట్టం కట్టండి : తలసాని శ్రీనివాస్‌యాదవ్



**హైదరాబాద్,నవంబర్3(సమసమాజం):** అభివృద్ధికి మారుపేరుగా ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కే ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి.. తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పాత్ర ఎంతో ఉన్నదని మంత్రి తలసాని తెలిపారు. జనం ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో హాయిగా బతుకుతున్నరని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర సర్కారు చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. అయినా తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అద్భుత కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తలసాని చెప్పారు. మరే రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు లేదని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొంటున్నదని మంత్రి చెప్పారు. ఆడపిల్ల పెళ్లికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని మంత్ర పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బీఆర్ఎస్ సర్కారు అనేక పథకాలను తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. ఐటీ రంగంలో కూడా రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని చెప్పారు. కరోనా కాలంలో వలస కార్మికులను తమ ప్రభుత్వం ఆదుకున్నదని మంత్రి తలసాని గుర్తు చేశారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

**కెసిఆర్ కుటుంబ పాలన నుంచి విముక్తం కావాలి**

**తెలంగాణ గ్యారెంటీ పథకాలతో ప్రజలకు మేలు**

**జనగామ కాంగ్రెస్ అభ్యర్థి ప్రతాపరెడ్డి వెల్లడి**



**జనగామ,నవంబర్3(సమసమాజం):** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని, భారీ మెజార్టీతో గెలిపించి కెసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ విఫలమైందన్నారు. అభివృద్ధి చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలు నిలదీయాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల హామీలు విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ కార్డులు ప్రజలలోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసిగెత్తి ఉన్నారని ఆ పార్టీకి చరమగీతం పాడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలిని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ఆయన పలు గ్రామాల కార్యాకర్తలతో ప్రచారంపై చర్చించారు. గ్రామాలకు వెళ్లి రాహుల్ సందేశాన్ని వినిపించాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనతో విసుగెత్తి ఉన్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ ఎన్నికల్లో దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య పోరు జరగబోతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేసిన ప్రకటన నూటికి నూరుపాళ్లు నిజమని అన్నారు. కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ధరణి పేరుతో భూముల్ని లాగేసుకునే కుట్ర జరుగుతోందని, ధరణితో లాభం జరిగింది కేవలం కల్వకుంట్ల కుటుంబానికేనని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని ఎత్తేయడం ఖాయమని అన్నారు. ప్రభుత్వ సంస్థలు అన్ని నిర్వీర్యం చేశారని, దోపిడీకి రాజమార్గం ఎంచుకున్నారని అన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి దోపిడీ అయిపోయిందని, ఇప్పుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి దోపిడీకి సిద్దం అయ్యారని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకుంటు న్న బిఆర్ఎస్ ను ఓడించి బుద్ది చెప్పాలన్నారు. రైతు భరోసా అనే కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు వస్తోందని, రూ.15 వేలు ప్రతి ఏడాదికి, కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షల రూపాయలు ఇస్తాం. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు కరెంటు కాల్చే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తాం. చేయూత పథకం కింద పింఛన్లు రూ.4 వేలు చేయబోతున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామన్నారు. ప్రజలకు ఇవన్నీ వివరించి వారి ఓట్లను అడుగుతున్నామని ప్రతాపరెడ్డి అన్నారు. బీజేపీకి ఓటేసినా పరోక్షంగా బీఆర్ఎస్‌కి ఓటేసినట్లేనని అన్నారు.. ఇక్కడ బీఆర్ఎస్ ను పడగొట్టడమే కాకుండా, 2024లో బీజేపీని రానివ్వకుండా అడ్డుకుంటామని అన్నారు. తెలంగాణ కోసం మనమంతా పోరాడితే, సోనియా గాంధీ చారిత్రక నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని ఇచ్చారరని, చివరకు అది కెసిఆర్ కుటుంబ బందీగా మారిందని అన్నారు.

## సైకో పాలనలో దళిత బిడ్డకు అవమానం : నారా లోకేశ్



**అమరావతి,నవంబర్3(సమసమాజం):** సైకో జగన్ జమానాలో మరో దళిత బిడ్డకు ఘోర అవమానం జరిగిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఎస్సీ కమిషన్ చైర్మనే బాధితుడైతే దళితులకు రక్షణ ఎక్కడని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగున్నరేళ్ల సైకో పాలనలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో డాక్టర్ సుధాకర్ నుంచి దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకూ ఎంతోమంది దళితబిడ్డలు బలి కాగా, తాజాగా మరో దారుణం చోటుచేసుకుందని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత యువకుడు కాండ్రు శ్యామ్ కుమార్‌ను కొందరు శాడిస్టులు నిర్బంధించి, నాలుగు గంటల పాటు చిత్రహింసల పాల్జేయడమేగాక... దాహం వేసి మంచినీళ్లు అడిగితే సభ్యసమాజం తలదించుకునేలా మూత్రం పోసి అవమానించారని నారా లోకేష్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు ఏమాత్రం మనస్సాక్షి ఉన్నా ఈ అమానవీయ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత దళితులకు న్యాయం చేసేందుకు ఏర్పాటైన చట్టబద్ధ సంస్థకు అధిపతి అయిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ బాబు ఈ ప్రభుత్వంలో తానే బాధితుడిని అని వాపోయారన్నారు. జగన్ జమానాలో దళితులపై అణచివేత చర్యలకు ఇది పరాకాష్ట అని నారా లోకేష్ పేర్కొన్నారు.

## రుషికొండపై హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీం కోర్టు సూచన



**న్యూఢిల్లీ,నవంబర్3(సమసమాజం):** రుషికొండపై హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. రుషికొండపై అక్రమ నిర్మాణాలు, జగన్ క్యాంపు ఆఫీస్ ఏర్పాటుకు వ్యతిరేకంగా దాఖలైన పిటీషన్‌పై (శుక్రవారం) సుప్రీంలో విచారణ జరిగింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. హైకోర్టులో రుషికొండ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే పిల్ దాఖలు చేయాలని సుప్రీం ధర్మాసనం వెల్లడించారు. పిటీషన్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని సుప్రీం పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టులో విజయవాడకు చెందిన పర్యావరణ వేత్త లింగమనేని శివరామ ప్రసాద్ పిల్ దాఖలు చేశారు. కోస్టల్ రెగ్యులేటరీ జోనుకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫైనల్ హియరింగ్ ఉండగా, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి విశాఖపట్నం రుషి కొండ మీద ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, సీనియర్ అధికారుల కార్యాలయాల ఏర్పాటు కోసం ఏపీ సర్కార్ అక్టోబర్ 11, 2023న ఇచ్చిన జీవో 2015ను వెంటనే రద్దు చేయాలనీ కోరుతూ సుప్రీమ్ కోర్టులో లింగమనేని శివరామ ప్రసాద్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, 48/ఏ ఉల్లంఘనలకు పాల్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చర్యలను వెంటనే నిలువరించాలని పిటేషన్‌లో విజ్ఞప్తి చేశారు. ఎన్జీటీ, ఏపీ హైకోర్టులో ఈ విషయంపై ఉన్న కేసులు పరిష్కారం అయ్యే వరకు రుషికొండపై ఏ విధమైన నిర్మాణాలు, ప్రారంభ కార్యక్రమాలు జరుగకుండా వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని లింగమనేని శివరామ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. పిటిషన్‌ను విచారించిన సుప్రీం కోర్టు.. హైకోర్టులో రుషికొండ కేసు పెండింగ్‌లో ఉన్నందున అక్కడే పిల్ దాఖలు చేయాలని సుప్రీం ధర్మాసనం స్పందించారు.

## ఎన్నికల వేళ పెళ్లి ముహూర్తాలు

### రాజకీయ నాయకులకు కలసరానున్న ప్రచారం




**హైదరాబాద్,నవంబర్3(సమసమాజం):** అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇక వివాహాలు వేదికగా మారనున్నాయి. నామినేషన్లు, పెళ్లిళ్ల సీజన్ ఒకేసారి ప్రా రంభం కానుండటంతో పెళ్లి మండపాల్లో రాజకీయ సందడి నెలకొననుంది. ఎన్నికల షెడ్యూలు వెలువడక ముందునుంచే నాయకులు ఇప్పటికే కార్యక్రమం ఏదైనా తప్పకుండా వెళ్లి వస్తున్నారు. పలకరిస్తున్నారు. ఇళ్లకు, ఫంక్షన్ హాళ్లకు వెళ్తూ పరోక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలై, నామినేషన్ల దాఖలు ప్రారంభం కావడంతో పాటు ఇక పెళ్లిళ్ల సీజన్ కూడా ఇంచుమించుగా ప్రారంభం కానుంది. దీంతో వివాహ వేదికలే లక్ష్యంగా ప్రచార దూకుడును మరింతగా పెంచేందుకు నాయకులు సిద్ధమవుతున్నారు. నామినేషన్ల పక్రియ నవంబరు 3 నుంచి ప్రారంభమై 30వ తేదీన జరగనున్న పోలింగ్‌తో ముగుస్తుంది. దీంతో ఈ ఈ 27 రోజుల వ్యవధిని అత్యంత కీలకంగా పరిగణిస్తూ ప్రచారానికి ప్రతీ అవకాశాన్ని వినియోగించుకునేందుకు అభ్యర్థులతో పాటు నాయకులు ప్రయత్నాలు చేస్తుంటారు. అందుకు పెళ్లిళ్ల సీజన్ వారికి కలసి రానుండగా వివాహ కుటుంబాలకు కూడా మరో రూపంలో కలసి రానుంది. నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా వేలాది పెళ్లిళ్లు ఉన్నాయని పురోహితులు అంచనా వేస్తున్నారు. ఎన్నికల తంతులో అసలైన ప్రచార యుద్ధం నామినేష న్ల పక్రియతో ప్రారంభమవుతుంది. అసెంబ్లీ ఎన్నికల నా మినేషన్ల పక్రియ నవంబరు 3వ తేదీతో ప్రారంభం కానుంది. శ్రావణంలో ఆశించిన మేర ముహూర్తాలు లేవు. ఈనెల 15నుంచి ప్రారంభమైన ఆశ్వయుజ మాసంలో అ డపాదడప వివాహ ముహూర్తాలు ఉండగా, నవంబరు 14నుంచి ప్రారంభం కానున్న కార్తీక మాసంలో వివాహ ముహుర్తాలు అధికంగా ఉన్నాయి. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభమయ్యే నవంబరు 3వరకు మూడు ముహూర్తాల్లో అధిక సంఖ్యలో వివాహాలు ఉన్నాయి. నామినేషన్ల తంతు ప్రారంభమయ్యాక నవంబరులో వివిధ తేదీల్లో మొత్తం 13 రోజులు వివాహ ముహూర్తాలు ఉన్నాయి. దీంతో ఈ రోజుల్లో జరిగే పెళ్లి పందిళ్ల వద్ద ఎన్నికల ప్రచార హడావుడి నెలకొననుంది. వివాహ ముహూర్తాలతో పాటు నవంబరు 3 నుంచి 30వ తేదీ వరకు మరిన్ని ప్రముఖ దినాలు కూడా నాయకుల ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడనున్నాయి. నవంబరు 12న దీపావళి పర్వదినం ఉంది. 14న దివంగత ప్రధాని నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవం, 17న నాగుల చవితి, 19న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి, 27న కార్తీక పౌర్ణమి, గురునానక్ జయంతి, నవంబరు 14 నుంచి కార్తీక మాసం రానుండటంతో అయ్యప్ప స్వామి మాలధారణ, ఈ సందర్భంగా పూజలు కూడా ఎన్నికల ప్రచారానికి నాయకులకు ఉపయోగపడ నున్నాయి.

## ఫిబ్రవరి 11న పాక్ సార్వత్రిక ఎన్నికలు



**ఇస్లామాబాద్, నంబర్ 3(సమసమాజం):** పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫి బ్రవరి 11న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ఆ దేశ సుప్రీంకోర్టకు తెలిపింది. జనవ రి 29 నాటికి నియోజకవర్గాల పునర్విభజన పూర్తవుతుందని పాకిస్థాన్ ఎన్నికల సంఘం న్యాయవా ది సజీల్ స్వాతి సుప్రీంకోర్టుకు తెలిపారు. నేషనల్ అసెంబ్లీ అండ్ పావిన్షియల్ లెటిస్లేచర్ ఎన్నిక లను 90 రోజుల్లోగా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. 2022 ఏప్రిల్‌లో నేషనల్ అసెంబ్లీ అవిశ్వాస తీర్మానంతో ఇమ్రాన్ ఖాన్‌ను ప్రతిపక్షం గ్దదెదించింది. ఆ తర్వాత పాక్‌లో రాజకీయ సంక్షో భం నెలకొన్నది.



# అభివృద్ధి అంటేనే కేరాఫ్ బిఆర్ఎస్

## బాసర ఆలయం అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేశాం

**ముథోల్,నవంబర్3(సమసమాజం) :** అభివృద్ధికి కేరాఫ్‌గా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందని మళ్లీ అధికారంలోకి రాగానే మరింత అభివృద్ధి సాధిస్తామని బాసర సరస్వతి దేవి కొలువైన ఈ పుణ్యభూమికి శిరస్సు వంచి నమసరిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ముథోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పార్టీ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతుగా కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ కూడా గోదావరి పుష్కరాలు జరగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రహ్మాండంగా పుష్కరాలు జరుపుకుంటున్నాం. ఆ విషయం మీ అందరికీ తెలుసు. బాసర ఆలయం అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేశాం. ఆ పనులు జరుగుతున్నాయి. ఇంకా అవసరమైతె మరిన్ని నిధులు మంజూరు చేస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు. బీడీ కార్మికులు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. దేశంలో 19 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారు. ఆ రాష్ట్రాల్లో పెన్షన్ లేదు. మన దగ్గరనే బీడీ కార్మికులకు పెన్షన్ ఉంది. పెన్షన్లు పెంచుతాం. కొత్తవారికి కూడా ఇస్తాం. బీడీ కార్మికులకు కాదు.. టేకేదార్లు, ప్యాకింగ్ చేసేవారికి మంజూరు చేశాం. అందరికీ సహాయం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే తెలంగాణ ముందుకు పోతది. దయచేసి బీఆర్ఎస్‌ను గెలిపించి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

# చిందే ప్రతి రక్తపు బొట్టుకు అమెరికా, పశ్చిమ దేశాలదే బాధ్యత !

**నవంబర్3(సమసమాజం)** ప్రపంచ శాంతి కోసం, మారణ కాండల నివారణకు ఏర్పాటు చేసుకున్న ఐక్యరాజ్య సమితి మరోసారి విఫలమైంది. ఆత్మరక్షణ పేరుతో గాజాలో సాధారణ పౌరుల మీద వైమానిక, టాంకులతో ఇజ్రా యెల్ సాగిస్తున్న హత్యాకాండ నివారణను అది అడ్డుకోలేకపోయింది. ప్రతి రోజూ పిల్లలు, మహి ళలతో సహా వందలాది మందిని చంపివేయటాన్ని ఆపాలని భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమెరికా ఇప్పటికే వీటో చేసి మరోసారి తన నైజాన్ని వెల్లడించింది. సమితి తీర్మానం మేరకు ఏర్పడాల్సిన పాలస్తీనాను అడ్డుకోవటమే గడచిన ఏడున్నర దశాబ్దాలుగా అక్కడ సాగుతు న్న అణచివేత–ప్రతిఘటనకు మూలం. దీనిపై భద్రతా మండలి ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు శాంతి నెలకొనేందుకు, పాలస్తీనాకు మద్దతుగా ప్రవేశపెట్టిన 34 తీర్మానాలను అమెరికా వీటో చేసిం ది. కాగా, యూదులను సమర్ధిస్తూ ప్రవేశపెట్టిన మరో రెండింటిని రష్యా, చైనా అడ్డుకున్నాయి. లెబ నాన్‌పై దాడి, సిరియా గోలన్ గుట్టలను ఆక్రమించుకోవటంతో సహా ఇజ్రాయెల్ ప్రమేయం ఉన్న మొత్తం 46 తీర్మానాలను అమెరికా అడ్డుకుంది. దుర్మార్గం ఏమంటే జెరూసలెం నగరాన్ని తటస్థంగా ఉంచుతూ ఐరాస చేసిన నిర్ణయాన్ని ఉల్లంఘించి ఆక్రమించుకొని తమ రాజధాని అని ఇజ్రాయెల్ ప్రకటించుకుంది. దాన్ని అమెరికా 2017లో గుర్తించింది. ఐరాస తీర్మానాలకు అనుగుణంగా దాని భవిష్యత్ నిర్ణయం జరగాలని భద్రతా మండలిలో 14దేశాలు ఓటు వేస్తే అమెరికా వీటో చేసింది. పాలస్తీనా ప్రాంతాల్లో మారణ కాండకు పాల్పడుతున్నది ఇజ్రాయెల్ మిలిటరీ, ఉగ్రవాదులు అయిన పుటికీ వారిని వెనుక ఉండి నడిపిస్తున్నది అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు గనుక అక్కడ చిందే ప్రతి రక్తపు బొట్టుకూ బాధ్యత నుంచి తప్పించుకోలేవు. గతం, వర్తమాన పరిణామాలను చూస్తున్నపుడు ఐరాసను ఒక ప్రజాస్వామిక సంస్థగా మార్చేందుకు సమగ్ర సంస్కరణలు అవసరం అనేది స్పష్టం. లక్ష మంది జనాభా ఉన్న కరీబియన్ ప్రాంత దేశమై న సెయింట్ విన్సెంట్, నూట నలభై కోట్ల జనాభా ఉన్న భారత, చైనాలు ఐరాస సాధారణ అసెంబ్లీలో ఒక్కో ఓటును మాత్రమే కలిగి ఉంటాయి. అది ప్రజాస్వామ్యబద్దమే అయినప్పటికీ అక్కడ చేసే తీర్మానాలకు ఎలాంటి విలువా ఉండదు. పదిహేను మంది ప్రతినిధులు ఉండే భద్రతా మండలిలో ఏదైనా ఒక తీర్మానాన్ని 14 మంది ఆమోదించినా ఐదు శాశ్వత సభ్య దేశాలలో ఏ ఒక్కటి కాదన్నా దానికీ అదే గతి పట్టటం పెద్దలోపం. ఇజ్రాయెల్ దుర్మార్గం, క్యూబాపై అమెరికా అమలు జరుపుతు న్న అష్టదిగ్బంధనాన్ని ఖండిస్తూ ప్రతి సంవత్సరం అత్యధిక మెజారిటీ దేశాలు తీర్మానాలు చేస్తు న్నా జరుగుతున్నదేమీ లేదు. గాజాలో జరుపుతున్న దాడులను మానవతా పూర్వకంగా నిలిపివే యాలని సాధారణ అసెంబ్లీలో 121 దేశాలు అనుకూలంగా, 14 వ్యతిరేకంగా ఓటుచేయగా మనతో సహా 44 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన నాలుగు తీర్మానా లను అమెరికా వీటో చేసింది. ఇజ్రాయెల్‌కు ఆత్మరక్షణ దాడులు చేసే హక్కుందని అమెరికా తెచ్చిన తీర్మానాన్ని రష్యా, చైనా అడ్డుకున్నాయి. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ఏర్పడిన నానాజాతి సమితిలో భద్రతా మండలి మాదిరి వ్యవస్థలో ఉన్న 15 సభ్యదేశాలకూ వీటో హక్కు ఉండటంతో ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేక అది ఘోరంగా విఫలం కావటమే కాదు, రెండవ ప్రపంచ యుద్దాన్ని కూడా అడ్డుకోలేకపోయింది.రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత విజేతలుగా ఉన్న దేశాల ప్రమేయంతో ఏర్పడిందే ఐరాస. 1945లో అది ఉనికిలోకి వచ్చినపుడు అమెరికా, సోవియట్ యూనియన్, చైనా, బ్రిటన్, ఫ్రాన్సులకు వీటో హక్కు కల్పించారు. తొలి రోజుల్లో ఐరాస సాధారణ అసెంబ్లీ, భద్రతా మండలిలో అమెరికా, పశ్చిమ దేశాల అనుకూలురే ఎక్కువ. దాంతో వారికి అనుకూలమైన తీర్మా నాలను సోవియట్ అడ్డుకుంది. 2022 మే నెల వరకు సోవియట్, తరువాత దాని వారసురాలిగా ఉన్న రష్యా 121సార్లు, అమెరికా 82, బ్రిటన్ 29, చైనా 17, ఫ్రాన్సు 16సార్లు వీటోను ప్రయోగించాయి. వీటో హక్కు ప్రజా స్వామ్య బద్ధం కాదన్నది నిజమే అయినప్పటికీ అది లేకపోతే తొలి రోజుల్లో తమ కూటమికి ఉన్న బలంతో మొత్తం ప్రపంచాన్ని అమెరికా తనపెత్తనం కిందకు తెచ్చుకొని ఉండేది. ఇప్పుడు మెజారిటీ దేశాలు దాన్ని వ్యతిరేకిస్తున్నందున ప్రజాస్వామిక అభిప్రాయాన్ని అడ్డు కొనేం దుకు వీటోను ఆయుధంగా చేసు కుంటోంది. అందుకే పైకి ఏమి చెప్పినప్పటికీ ఆచరణలో ఐరాస సంస్కరణలకూ అది ససేమిరా అంటున్నది.

# పిచ్చోడి హేళన చేస్తున్నారు



బోండా ఉమా మహేశ్వరరావు

**అమరావతి,నవంబర్3(సమసమాజం):** సీఎం జగన్‌కు ముదిరిన పిచ్చిపై రాష్ట్ర గవర్నర్ దృష్టి సారించాలని, పిచ్చోడి పరిపాలనను హేళను చేస్తూ పక్క రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమా మహేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ గతంలో మహిళలు, బీసీ, ఎస్సీ, ఎస్టీల భద్రత లేకుండా, అభివృద్ధిలేని రాష్ట్రంగా బీహార్‌ను ఉదాహరణగా చూపించిన దేశం.. ఇప్పుడు ఏపీని చూపిస్తోందన్నారు. ప్రశాంత్ కిషోర్ సర్వేతో పాటు ఇంటెలిజెన్స్ సర్వేలు, ఇతర సర్వేలు వైఎస్సార్‌సీపీకి సింగిల్ డిజిట్ కూడా రావని తేల్చేయటంతో చేసేది లేక చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. తాను చేసిన అవినీతిపై భవిష్యత్తులో కేసులు తప్పవని భావించిన జగన్, అవే అంశాల్లో చంద్రబాబుపై తెలుగుదేశం నాయకులపై అక్రమ కేసులు రుద్ది రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని బోండా ఉమా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు మాట్లాడుతూ తండ్రి వైఎస్‌కు అధికారం ఉన్నప్పుడే రాష్ట్రాన్ని అడ్డగోలుగా జగన్మోహన్ రెడ్డి దోచేశాడనటానికి సీబీఐ ఆధారాలతో సహా ఛార్జ్ షీట్‌లు దాఖలు చేసిందన్నారు. తెలుగుదేశం నేతలపై ఛార్జ్ షీట్‌లు లేకుండా తప్పుడు కేసులతో ఎఫ్ఐఆర్ కట్టి రిమాండ్‌కు పంపి కక్షసాధించుకుంటున్నారు తప్ప ఎలాంటి అవినీతి లేదన్నది సుస్పష్టమన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారం పోవటం, శాశ్వతంగా జైలుకు పోవటం ఎలాగూ ఖాయమని ఆయన అన్నారు. మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబుకు ఏదోరకంగా మసిపోయాలనే రోజుకో అక్రమ కేసు పెడుతున్నారని మండిపడ్డారు. ఇసుక, మద్యం కుంభకోణాలపై తెలుగుదేశం పోరాడుతున్నందుకే ఎదురు అక్రమ కేసులు పెట్టారని ఆనంద్ బాబు అన్నారు. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ పిచ్చి కుక్కలు సమాజానికి ఎంత ప్రమాదమో..., పిచ్చి ముదిరిన ప్రభుత్వమూ ప్రజలకు అంతే చేటని అన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబుపై కక్ష సాధింపు కుట్రలో పాలన గాడితప్పి, వ్యవస్థలు గతి తప్పాయని వర్ల రామయ్య అన్నారు.

# సింగరాయకొండలో కిడ్నాప్ కలకలం

**ప్రకాశం,నవంబర్3(సమసమాజం):** సింగరాయకొండలో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. సింగరాయకొండకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గాలం శ్రీధర్ ఇళ్ళు ఇప్పిస్తానని 79 లక్షలకు మోసం చేశాడని బాధితులు కిడ్నాప్ చేశారు. సింగరాయకొండ శివారులో శ్రీధర్ ను చితకబాదారు. ఈ ఘటనలో కారుతో పాటు ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గాయాలపాలైన శ్రీధర్‌ను కందుకూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# మద్దతు కోసం కాళ్లు పట్టుకున్న నేత

**జైపూర్, నవంబర్ 3(సమసమాజం):** రాజస్థాన్‌లో కాంగ్రెస్‌లో టికెట్ల కేటాయింపు అసమ్మతికి దారితీ స్తోంది. గతంలో సచిన్ పైలట్ నేతృత్వంలో తిరుగుబాటు జరిగినప్పుడు.. ఆయన వెంట ఉన్న రెబ ల్స్‌లో కొందరికి ఈసారి టికెట్లు నిరాకరించింది కాంగ్రెస్ అధిష్టానం. దీంతో వాళ్ల అనుచరులు

# అది ఖైదీలు నడిపే హోటల్



**పుణె, నవంబర్ 3(సమసమాజం):** ఖైదీలు ఎక్కడన్నా హోటల్ నడుపుతున్నారా? ఇదే కదా మీ అను మానం. కానీ ఇది నిజం. ఆ టిఫిన్ సెంటర్‌కు వెళ్లిన వారికి ఖైదీలు సాదరంగా స్వాగతం పలుకుతా రు. రుచికరమైన ఆహారాన్ని వండి అతిథి మర్యాదలతో వడ్డిస్తారు. పాత్రలను శుభ్రం చేసేదీ వారే. మహారాష్ట్రలోని పుణె జిల్లా ఎరవాడ జైలులో ఉంటున్న కొందరు ఖైదీలు గత ఆగస్టు లో శృంఖల ఉపహార్ గృహ్ పేరుతో దీన్ని ప్రారంభించారు. శృంఖల అంటే సిరీస్.. ఇంకా ఇలాంటివి పెడతారని దీని భావం. జైలు అధికారి అమితాబ్ గుప్తా చొరవతో ప్రారంభమైన ఈ హోటల్లో మొత్తం 24 మంది ఖైదీలు పనిచేస్తున్నారు. వారి సేవలు, ఆహారం నచ్చి అక్కడికి వచ్చేవారు క్రమంగా పెరిగారు. 'జైల్లో ఉన్న ఖైదీల్లో కొందరు మంచిగా వంట చేసే వాళు ఉన్నారని తెలుసుకున్నాం. వారి ప్రతిభ ను ప్రోత్సహించేందుకు టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించాం' అని జైలు అధికారులు తెలిపారు. ఈ హోటల్‌ను ఎరవాడ ఓపెన్ జైలు పక్కనే ప్రారంభించారు. ఆ ప్రాంతంలోని వ్యాపార కేంద్రాలు, వాణిజ్య కేంద్రాలలో పనిచేసే శ్రామికులు ఎక్కువ. 15 మంది ఖైదీలతో దీని ప్రారంభించారు. వారిలో – ఏడుగురు వంటగదికి, ఎనిమిది మంది ఇతర సేవల కోసం. పెరుగుతున్న వ్యాపారంతో ఈ సంఖ్య ఇప్పుడు 24కి పెరిగింది. ఇక్కడ పనిచేసే ఖైదీలకు వారి సాధారణ జైలు యూనిఫారానికి బదులుగా టీ–షర్టు, ప్యాంటు ధరిస్తారు.

# ఎన్నికల వేళ గుడి బాట పట్టిన నేతలు



**న్యూఢిల్లీ, నవంబర్ 3(సమసమాజం):** ఎన్నికల్లో పోటీ చేసే నేతలు రాజస్థాన్‌లోని మా భగవతి దేవాల యానికి పరుగులు తీస్తున్నారు. శతాబ్దాల చరిత్రగల ఈ గుడి శక్తిపురి, శివపురి, విష్ణు పురి కోటల మధ్య ఉంది. అందుకే దీనిని మా త్రిపుర సుందరి దేవాలయం అని కూడా పిలుస్తారు. శ్రీ యంత్రం, 18 చేతులుగల ఈ అమ్మవారు రాజ్యాధికారాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది. అందుకే సర్పంచ్ స హా ఎంపీ, ఎమ్మెల్యే పదవుల కోసం పోటీ పడేవారు ఇక్కడికి వచ్చి, ప్రత్యేక పూజలు చేస్తూ ఉంటా రు. 2013లో జరిగిన రాజస్థాన్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజున బీజేపీ నేత వసుంధర రాజే సింధియా ఈ గుడిలోనే ఉండిపోయారు. రోజంతా ఇక్కడే ఉండి పూజలు చేశారు.

# ఇజ్రాయెల్‌పై దాడి ఉగ్రవాద చర్యే: ఎస్. జైశంకర్



**రోమ్, నవంబర్ 3(సమసమాజం):** ఉగ్రవాద చర్య ఎప్పటికీ ఆమోదయోగ్యమైనది కాదని భారత విదే శాంగశాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఇటలీలోని రోమ్‌లో విదేశీ వ్యవహారాలు, రక్షణ కమిషన్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఇజ్రాయెల్–హమాస్ యుద్ధం గురించి ప్రస్తావించారు. ఇజ్రాయెల్‌పై అక్టోబర్ 7న జరిగిన దాడులు ఉగ్రవాద చర్యేనన్నారు. ఇది ఎంత మాత్రమూ ఆమోద యోగ్యం కాదని.. అదే సమయంలో పాలస్తీనా సమస్యకు పరిష్కారం చూపాల్సిన అవసరముందని తెలిపారు. 'అక్టోబర్ 7న జరిగింది ఉగ్రవాద చర్యే. దాని వల్లే ఇజ్రాయెల్–గాజాలో ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం జరుగుతోన్న ఈ ఘర్షణలు అక్కడ సర్వసాధారణం కాబోవని, మళ్లీ స్థిరత్వం ఏర్పడుతుం దని ప్రతి ఒక్కరు నమ్మకంతో ఉండాలి. ఇప్పుడు మనం రెండు భిన్నమైన సమస్యలకు పరిష్కారం వెతకాలి. ఉగ్రవాదమైతే దానికి వ్యతిరేకంగా మనమంతా కలిసికట్టుగా పోరాడాలి. కానీ, ఇక్కడ పాల స్తీనాకు సంబంధించిన అంశం కూడా ఉంది. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కా రం చూపించాలి. 'టూ స్టేట్స్ విధానం' సరైన పరిష్కారమని మా అభిప్రాయం. యుద్ధం, ఉగ్రవాదం వల్ల పరిష్కారం లభించదు. ఈ సమస్యకు చర్చలు, సంప్రదింపుల ద్వారానే పరిష్కారాన్ని అన్వేషిం చాలి. ఇందుకు మేం మద్దతిస్తాం. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మానవతా చట్టాలను గౌరవిస్తారని విశ్వసిస్తున్నాం'అని జైశంకర్ తెలిపారు.

# కామారెడ్డిలో పౌల్ట్రీ రైతులు 100 నామినేషన్లు!

**కామారెడ్డి, నవంబర్ 3(సమసమాజం):** కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీకి 100 నామినేషన్లు వేస్తామ ని పౌల్ట్రీ రైతులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో పౌల్ట్రీ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఆత్మీయ సమ్మేళనంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓన్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రావు, ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోపక్క ఇప్పటికే కాయితీ లంబాడీలు 1,016 నామినేషన్లు వేస్తామని ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రలోభ రాజకీయాలు

## కెసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ది

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మబోరు

## ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**సంగారెడ్డి,నవంబర్3(సమసమాజం):** కాంగ్రెస్ నాయకులు కొంత మంది బీఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, రానున్నది తమ ప్రభుత్వమే అని మభ్య పెడుతున్నారని,అయినా కార్యకర్తలు, ప్రజలు తమ వెంటనే ఉన్నారని, వారు ఎన్నికుట్రలు చేసినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఓ పక్క గ్రామాలకుగ్రామాలు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు. ఇది తట్టుకోలేక ప్రలోభాలతో కాంగ్రెస్ బయలుదేరిందని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోనికి వస్తే రైతుబంధును రూ.16వేలకు పెంచడంతో పాటు రూ. 400కే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం, అర్హులైన పేద మహిళలకు నెలకు రూ.3వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలనలోనే ఆందోల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందింద న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచితవిద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. యాసంగిలో రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాల్లో డబ్బులు పడకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. సీఎం కేసీఆర్ 14 ఏండ్ల పాటు పోరాటం చేసి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం వల్లే ఈరోజు ఇంతటి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వ హయాంలో రాష్ట్ర రూపురేఖలు మారిపోయాయని అన్నారు. తెలంగాణ రాకముందు మన బతుకులు ఏ విధంగా ఉండేవో ఒక్కసారి గుర్తు చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా సాగు, తాగు నీటి రంగంతో పాటు, కరెంటు విషయంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రతీ సమస్యను పరిష్కరించామన్నారు.అడిగిన వెంటనే కాదనకుండా నిధులిచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

# రెండు వేల నోట్లు ఉన్న వారికి ఆర్బీఐ బంపరాఫర్

(మొదటి పేజీ తరువాయి) టీఎల్ఆర్ ఫామ్‌తో అత్యంత భద్రంగా రూ.2వేల నోట్లను ప్రజలు మార్చుకోవచ్చని ఆర్బీఐ రిజినల్ డైరెక్టర్ రోహిత్ పీ దాస్ తెలి పారు. ఆర్బీఐ రీజినల్ ఆఫీసులకు దూరంగా ఉన్నవారి సహాయార్థమే ఈ అవకాశం కల్పించినట్టు చెప్పారు. దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చులు కలిసొస్తాయన్నది. అంతేగాక క్యూలైన్లలో నిలబడే బాధా తప్పుతుందని అన్నారు. ఈ ఏడాది మే 19న రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహ రిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీటిని బ్యాంకుల్లో, ఆర్బీఐ కార్యాల యాల్లో మార్చుకునేందుకూ అవకాశం కల్పించింది. తొలుత సెప్టెంబర్ 30దాకా గడువు ఇవ్వగా, ఆ తర్వాత దాన్ని అక్టోబర్ 7 వరకు పొడిగించింది. అక్టోబర్ 8 నుంచి హైదరాబాద్‌సహా ఆర్బీఐకి చెం దిన 19 ఆఫీసుల్లో మాత్రమే ఈ అవకాశాన్ని ఇచ్చింది. ఈ క్రమంలో ఇప్పుడు ఈ పోస్టల్ సౌకర్యా న్ని తెచ్చింది. ఈసారైతే గడువులేమీ లేవు. 2016 నవంబర్‌లో పాత రూ.500, రూ.1,000 నోట్లను మోడీ సర్కారు రద్దు చేసిన నేపథ్యంలో తొలిసారిగా ఈ రూ.2,000 నోట్లను ఆర్బీఐ పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

# జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి

(మొదటి పేజీ తరువాయి) కోరారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే.. 'ఖర్గే సంగారెడ్డికి వస్తే ఆయన బహిరంగసభకు ఇప్పుడు మన పార్టీ మీటింగ్‌కు వచ్చిన కార్యకర్తలంత మంది గూడా రాలేరు. అది మన బలం. మనం గట్టిగ కార్యరంగంలోకి దిగితే జగ్గారెడ్డి గాల్లో కొట్టుకుపోతడు. సంగారెడ్డిలో అభివృద్ధి కొనసాగాలంటే గులాబీ జెండా ఎగరాలె. ఇటీవల రాష్ట్రంల కొన్ని సర్వేలు వచ్చినయ్. ఆ సర్వేలు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని చెప్పినయ్. సంగారెడ్డిలో గులాబీ జెండా ఉంటే అభివృద్ధిలో దూసుకుపోవచ్చు' అని చెప్పారు. 'జగ్గారెడ్డి గత ఎన్నికలప్పుడు మందుతాగి సత్తనని చెప్పి ఓట్లు దండుకున్నడు. గల్లీకి ఒక ఏటీఎం పెడుత, ఇంటికో కార్డు ఇస్త, ఎన్ని పైసలు కావాలంటే అన్ని డ్రా చేసుకోవచ్చు అని చెప్పిండు. మరి ఏటీఎంలు పెట్టిండ్రా..? కార్డులు వచ్చినయా..? ఇండ్లు వస్తయన్నడు, ప్లాట్లు వస్తయన్నడు. వచ్చినయా..? ఒక్క పనన్న జరిగిందా..? ఈ ఐదేళ్లలో జగ్గారెడ్డి కనీసం ఒక్కసారి కూడా పోని ఊర్లు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నయ్. కరోనా వచ్చినప్పుడు పోలే, మంచికి పోలే, చెడుకు పోలే. సంగారెడ్డి ప్రజలకు ఇప్పుడు జగ్గారెడ్డి సంగతి అర్థమయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌రెడ్డిని గత ఎన్నికల్లో ఓడించినా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నడు. రెమిడిస్‌వేర్ ఇంజక్షన్‌లు తెప్పించి ప్రజలను కాపాడిండు. ప్రజలకు కరోనా సందర్భంగా ఎన్నో కిట్లు ఇచ్చిండు. గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేకుండా పోయినా ఓడిన చింతా ప్రభాకర్ మాత్రం ప్రజల మధ్య ఉన్నడు' అని మంత్రి ప్రశంసించారు. 'మన సీఎం కేసీఆర్ రూ.570 కోట్లతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చిండు. నర్సింగ్ కాలేజీ ఇచ్చిండు. ఇయ్యాల సంగారెడ్డి పట్టణంలో, సదాశివపేట పట్టణంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగినయో మీకందరికీ తెలుసు. జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి. నాడు సంగారెడ్డిని కర్ణాటకల కలపాలన్నడు. తెలంగాణ రాష్ట్రం వద్దంటే వద్దన్నడు. తెలంగాణ వ్యతిరేకులతోటి చేతులు కలిపిండు. తెలంగాణ ద్రోహులు పవన్ కళ్యాణ్, వైఎస్ శర్మిలతోటి బీజేపీ, కాంగ్రెస్ అంటకాగుతున్నయ్. బీజేపీతోటి పవన్ కళ్యాణ్ చేతులు కలుపుతున్నడు. కాంగ్రెస్‌తోటి శర్మిల చేతులు కలుపుతున్నది. చంద్రబాబు నాయుడు తెలంగాణలో పోటీ చేయకుండా లోపాయికారిగా బీజేపీకి, కాంగ్రెస్‌కు సహకరిస్తున్నడు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులంతా కాంగ్రెస్, బీజేపీ ముసుగులో ఒక్కటయ్యిండ్రు. ఈ ద్రోహులతో మనం జాగ్రత్తగా ఉండాలి. లేదంటే తెలంగాణ ఆగమైతది' అని మంత్రి హరీశ్‌రావు హెచ్చరించాడు.

## ముఖాముఖి పోటీ దిశగా తెలంగాణ ఎన్నికలు !

(మొదటి పేజీ తరువాయి)కర్నాటకలో ఓటమి బిజెపిని దక్షిణాదిలో అడుగుపడనీయకుండా చేస్తోంది. బలపడాలన్న ఆకాంక్ష ఉన్నా తప్పటడుగులు బిజెపిని అడుసులోకి తొక్కేలా చేస్తున్నాయి. తెలంగాణ రాజకీయాలతో ఇప్పుడు ఎన్నికలు ముఖాముఖిగా మారాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల మధ్య పోటీగా మారాయి. బిజెపి ఇక పోటీలో లేదనుకునేలా పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి. కేరళలో ఎలాగూ ఛాన్స్ లేదు. తమిళనాట కూడా బిజెపికి ఓట్లు పడవు. పడేదల్లా కర్నాకట తరవాత ఒక్క తెలంగాణలోనే..అదికూడా చేజేతులా చేజార్చుకున్న ఘనత ఆ పార్టీదే. తనవేళ్లతో తన కళ్లనే పొడుచుకున్న చందాన ఇప్పుడు తెలంగాణలో కమలం కకావికలం అవుతోంది. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీకి అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత మొదలైన కమలనాథుల రాజీనామాలు.. నేటి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి. బీజేపీ అభ్యర్థుల జాబితా ప్రకటన వచ్చేసరికి టికెట్లు ఆశించిన, అసంతృ ప్తులు ఒక్కొక్కరుగా కమలం పార్టీకి గుడ్ బై చెప్పేసి.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో చేరిపోతున్నారు. కొందరేమో ఇక కమలంతో లాభం లేదనుకుని టాటా చెప్పేస్తున్నారు. మోడీపేరు చెప్పుకుని లబ్దిపొందా లన్న బిజెపికి తెలంగాణలో పప్పులు ఉడకవని తెలిసినా మేకపోతు గాంభీర్యం వదలడం లేదు. ఇప్పటి వరకూ పదుల సంఖ్యలో ముఖ్య నేతలు, సీనియర్లు కాషాయ పార్టీకి రాజీనామా చేశారు. మరోవైపు సీనియర్ నేతలు సైతం అదేబాట పడుతున్నారు. టికెట్లు ఆశించిన యువనేతలు అయితే తీవ్ర అసంతృప్తితో ఇక ఎప్పటికీ న్యాయం జరగదని భావించి కమలానికి గుడ్‌బై చెప్పేస్తున్నారు. అసలు పార్టలో పెద్దగా టిక్కెట్లకు డిమాండే లేదు. కానీ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేసినప్పటికీ టికెట్ ఇవ్వక పోగా.. కనీసం ఎందుకివ్వ లేదో.. ఈ పరిస్థితి ఎందుకొచ్చిందఅనే విషయాన్ని కనీసం పిలిపించి మాట్లాడే పరిస్థితి కూడా బీజేపీ అధిష్టానం చేయడం లేదని సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. ఈక్రమంలో కేంద్రంలో పదేళు ్లగా అధికారంలో ఉన్న బీజేపీకి దక్షిణాదిలో బలపడాలన్న ఆకాంక్ష నెరవేరడం లేదు. ఉన్న కర్ణాటకలో కూడా అధికారం తుడిచిపెట్టుకుపోయింది. నాలుగు దక్షిణాది రాష్టాల్లో బీజేపీ బలం అంతంత మాత్రమే. దీంతో ఏపీ,తెలంగాణ రాష్ట్రాల్లో రాజకీయంగా బలం కూడా అంతంతమాత్రంగానే ఉంది. దీనికితోడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అణగదొక్కడానికి బీఆర్ఎస్ పార్టీతో బీజేపీ లాలూచీ రాజకీయాలు నడుపుతోందని ప్రచారం జోరుగా సాగుతోంది. ఏపీలో కూడా అధికార, ప్రతిపక్షాలను దెబ్బతీసి పాతుకు పోవాలని చూస్తోంది. వైసీపీ, టీడీపీలను కాదని బీజేపీకి అధికారం అప్పగించడం కాదుకదా..ఒక్కసీటయినా గెలిపిస్తారా అన్నది అనుమానమే. అయితే ఎపి విభజన తీరుపై ఎపికి అనుకూలంగా ప్రధాని మాట్లాడుతున్న తీరు ఏపీలో సానుభూతిని పొందేందుకు చేస్తున్న ప్రయత్నంగా కనిపిస్తోంది. ఎపిలో అధికారంలోకి రావాలనే దీర్ఘకాలపు వ్యూహాన్ని అమలు చేస్తున్నా..తెలంగాణతో పోలిస్తే అక్కడ దానికి ఏ మాత్రం పునాది లేకుండా పోయింది. వైసిపికి అంటకాగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. దీంతో బిజెపిని అక్కడా నమ్మే పరిస్థితి లేదు. దీంతో మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజలు, అర్బన్ ఓటర్లు, విద్యావంతులతో పాటు, సామాన్య హిందూ ఓటర్లలో బలంగా నిలిచేందుకు ప్రణాళిక రచిస్తోంది. దక్షిణాదిలో ఇప్పటికి బీజేపీ చాలా చిన్నపార్టీగానే గుర్తించాలి. అద్వానీ రథయాత్ర కారణంగా బీజేపీ పూర్తిస్థాయి హిందుత్వ పార్టీగా ఎదిగినా తెలంగాణ, ఎపిల్లో మాత్రం సత్తా చాటలేకపోతోంది. సాంప్రదాయక కాంగ్రెస్ ఓటు బ్యాంకుతో నిర్మితమైన వైసీపీని దెబ్బతీసి పరోక్షంగా టీడీపీని బలహీనపరచి ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో కనుమరుగు చేయగలిగితే దీర్ఘకాలంలో లాభపడొచ్చని బీజేపీ భావిస్తోంది. ఎన్టీఆర్ తనయ పురంధేశ్వరిని రాష్ట్ర బిజెపికి అధ్యక్షురాలు ని చేయడంలోనూ మాస్టర్ ప్లాన్ ఉందని అనిపిస్తోంది. టిడిపి దెబ్బతింటే వారంతా ఇటు బిజెపిలో చేరుతారన్న ఆలోచన కావచ్చు. అందుకే పురందేశ్వరి ద్వారా బిజెపి రాజకీయాలు నడిపిస్తోంది. అనూహ్యంగా ఇప్పుడు టిడిపి నేత చంద్రబాబు కేసుల్లో అరెస్ట్ కావడంతో దానిని క్యాష్ చేసుకునే యోచనలో ఉంది. టీడీపీ బలహీనపడితే తమకు లాభిస్తుందన్న యోచనలో ఆ పార్టీ ఉందన్న ఆరోపణలూ ఉనాయి. ఇకపోతే తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమంటూ జాతీయ, రాష్ట్ర నాయకులు కుండబద్దలు కొడుతున్నా, కొద్ది రోజులుగా పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామాలు మాత్రం కేడర్‌ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. సీనియర్ నేతల మధ్య ఉన్న విభేదాలు బహిర్గతం అవుతుండడంతో.. ఇది ఎక్కడకు దారితీస్తుందోనని వారిలో బెంగ పట్టుకుంది. పార్టీలో ఉత్సాహంగా వచ్చి చేరిన వారంతా ఒక్కొక్కరే బయటకు జారుకుంటున్నారు. బిఆర్ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న విషయాన్ని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఒకరా ఇద్దరా డజనుకుపైగానే పార్టీని వీడారు. బండి సంజయ్ అధ్యక్షుడ య్యాక..పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకుని వెళ్లడంతో పాటు..వివిధ పార్టీల్లో ఉన్నవారినంతా బండి లాక్కుని వచ్చారు. బండిని తప్పించగానే వీరుకూడా మెల్లగా జారుకున్నారు. ఇతర పార్టీల నాయకులను ఆకర్షించడం పక్కనబెడితే ఉన్నవారిని బీజేపీ కాపాడుకోలేక పోతోంది. ఎన్నికల వేళ ఆ పార్టీకి షాక్‌లమీద షాకులు తగులుతున్నాయి. ఇప్పటి వరకూ 88 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. ఈ రెండు జాబితాల్లోనూ పేర్లు లేక కొందరు రాజీనామా చేశారు. సీనియర్లు ఇమడలేక తప్పుకుంటున్నారు. చిల్లుపడ్డ కుండఖాళీ అవుతున్నా..బిజెపి అచేతనంగా ఉండిపోతోంది. ఎన్నికల్లో నాలుగైదు సీట్లు గెలిచేందు కే బీసీ ముఖ్యమంత్రి నినాదంతో బలహీన వర్గాలను పార్టీ నాయకత్వం ఆకట్టుకునే ప్రయత్నాలు కూడా పెద్దగా ఆకట్టుకునేలా కనిపించడం లేదు. మొత్తంగా ఇప్పుడు తెలంగాణలో రాజకీయాలు మరింత ఆసక్తిక రంగా మారుతున్నాయి. ఎన్నికలు బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యపోరుగా మారాయి. ఓ రకంగా చెప్పాలంటే ముఖాముఖి పోటీగా మారాయి. అందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూడా కాంగ్రెస్‌నే టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా ఎదురుదాడికి దిగుతోంది. బిజెపి,బిఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటే అని ప్రచారంలో చెబుతోంది. అనూహ్యంగా ప్రజలు కూడా దీనినే నమ్ముతున్నారు. మొత్తంగా ఎన్నికల గోదాలో బిజెపి ఉన్నా లేనట్లుగానే భావించాలి. గతంలోలాగానే వందకు పైగా సీట్లలో డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని ఇప్పుడే చెప్పవచ్చు.

# ముగిసిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం



సిద్దిపేట,నవంబర్3(సమసమాజం) : ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రంలో విశాఖ శ్రీ శారదాపీఠం చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం ముగిసింది. వైదిక నియమాలను అనుసరిస్తూ మూడు రోజులపాటు యాగాన్ని నిర్వహించారు. శుక్రవారం మధ్యాహ్నం మహా పూర్ణాహుతితో యాగ క్రతువు పూర్తయింది. తెలంగాణ ప్రజలందరినీ రాజశ్యామల అమ్మవారు అనుగ్రహించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని నిర్వహించారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి కంకణం కట్టుకున్న నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. సశాస్త్రీయంగా యాగాన్ని పూర్తి చేసామని స్పష్టం చేసారు. ఈ యాగంతో తెలంగాణలో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అవుతుందని చెప్పారు. మహా పూర్ణాహుతి అనంతరం యాగంలో మంత్రించిన జలాలను కేసీఆర్ దంపతులపై చల్లారు. యాగ భస్మాన్ని కేసీఆర్ నుదుట దిద్దారు. యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శుక్రవారం నర్తనకాళి అలంకరణలో దర్శనమిచ్చింది. వేకువజాము నుంచే రాజశ్యామల, సుబ్రహ్మణ్యేశ్వర మూల మంత్రాల హవనం ప్రారంభమైంది. పూర్ణాహుతి ముహూర్త సమయానికి నిర్దిష్ట సంఖ్యలో హవనాలను పూర్తి చేసారు. మహా పూర్ణాహుతిలో కేసీఆర్ దంపతులతో పాటు బంధుమిత్రులు, సన్నిహితులు పాల్గొన్నారు. పూర్ణాహుతిలో వినియోగించే పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలకు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర సమక్షంలో కేసీఆర్ దంపతులు పూజలు చేసారు. అష్టదిక్పాలకులకు ఆర్ఘ్యం సమర్పించారు. అనంతరం పూర్ణాహుతి జరిపారు. కేసీఆర్ దంపతులు ధరించిన కంకణాలను విసర్జించడం ద్వారా యాగం పూర్తయింది. సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదిస్తున్న స్వరూపానందేంద్ర స్వామి అనంతరం స్వరూపానందేంద్ర స్వామికి పాదపూజ చేసి కేసీఆర్ పుష్పాభిషేకంతో గురు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శూలినీ దుర్గ కవచంతో అభిమంత్రించిన రక్షను స్వరూపానందేంద్ర స్వామి కేసీఆర్‌కు కట్టారు. అలాగే విశాఖ శ్రీ శారదాపీఠం నుండి ప్రత్యేకంగా రప్పించిన రాజశ్యామల అమ్మవారి శేష వస్త్రాలను స్వరూపానందేంద్ర స్వామి కేసీఆర్ దంపతులకు అందించారు. శుభానికి సూచికగా పండితులంతా పసుపు వస్త్రాలను ధరించి యాగానికి హాజరయ్యారు.

## 70 మంది సమితి సహాయ సిబ్బంది మృతి

**గాజా సిటీ, నవంబర్ 3(సమసమాజం):** ఇజ్రాయెల్ దాడులతో గాజా నగరంలో విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. రెండు రోజులుగా శరణార్థి శిబిరాలపైనా దాడులు జరుగుతుండటంతో గాజాలో సు రక్షిత ప్రాంతమనేదే కరవైందని ఐక్యరాజ్య సమితి సహాయక బృందాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో అక్టోబ రు 7 నుంచి ఇప్పటిదాకా సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారిలో 70 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస రిలీఫ్ అండ్ వర్కర్స్ ఏజెన్సీ (యూఆర్‌డబ్ల్యూఏ) తెలి పింది. ఆ సంస్థ కమిషనరు ఫిలిప్ తొలిసారి గాజాలో సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బందిని పరామర్శించారు. 'మానవతా సాయంలో ఇలాంటి కఠిన పరిస్థితులను ఇప్పటి వరకూ చూడలేదు. మా సిబ్బందిలో చాలామంది విడిపోయారు. వారిలో కొంత మంది ఆచూకీ గల్లంతైంది. కానీ మా సిబ్బంది సహాయక చర్యలు కొనసాగించేందుకు నిరంతరం పని చేస్తున్నారు. గాజాలోని ప్రజలకు మద్దతుగా మా సహాయక చర్యలు కొనసాగుతాయి' అని ఫిలిప్ తెలిపారు.

## తెలంగాణలో సోదాల రాజకీయం

(మొదటి పేజీ తరువాయి) స్వాధీనం చేసుకున్నారు. అయితే ఓటమి భయంతోనే తమ పార్టీ నేతలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఐటీ దాడులు చేయిస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని బద్నాం చేయాడానికి కుట్రలు చేస్తున్నారని, వీటిని ధీటుగా ఎదుర్కొంటామని చెబుతున్నారు. అయితే బీజేపీ మాత్రం ఐటీ దాడుల్లో ప్రభుత్వ ప్రమేయం ఉండదని స్పష్టం చేస్తోంది. ఐటీ అధికారులకు ఉన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తారని, అందులో ఎవరి పాత్ర ఉండదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి చెబుతున్నారు. ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టడంతో పాటు నిష్పక్షపాతంగా పోలింగ్ జరపాలన్న ఉద్దేశంతో ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటోందన్నారు ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్. అందులో ఐటీ దాడులు రెగ్యులర్ ప్రాసెస్ అని వివరించారు. మరోవైపు, ఆదాయ పన్ను శాఖ అధికారుల దాడులను ధీటుగా ఎదుర్కొంటునే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. ఇందులో భాగంగానే మిషన్ తెలంగాణ పేరిట పీసీసీ శిక్షణ కార్యక్రమం చేపట్టింది. కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ సీఎం చవాన్‌తో పాటు తెలంగాణ ఇన్‌ఛార్జి మాణిక్ రావు ఠాక్రే పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గాలకు కో–ఆర్డినేటర్లను నియమించిన పీసీసీ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించింది. బూత్ స్థాయి ఏజెంట్లు, డివిజన్ స్థాయి నేతలతో నిత్యం టచ్‌లో ఉండాలని సూచించింది.

## 7,11 తేదీల్లో తెలంగాణకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి) రాష్ట్ర నాయకత్వం దృష్టి పెట్టింది. దాదాపు నెల రోజుల తర్వాత ప్రధాని మళ్లీ ఎన్నిక ల ప్రచార సభలో పాల్గొనేందుకు రాష్ట్రా నికి వస్తున్నారు. మోదీ తెలంగాణ టూర్ షెడ్యూల్ ను ఖరారు చేసే పనిలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఉన్నారు.

## ఎన్నికలకు నోటిఫికేషన్‌ను విడుదల

(మొదటి పేజీ తరువాయి) నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేసి ఆ దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి భౌతికంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నెల 13న నామినేషన్లను పరిశీలిస్తారు. 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. అదేరోజు సాయంత్రం అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. రాష్ట్రంలోని 119 నియో జకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల ద్వారా నిర్వహించనున్నారు. కాగా, నామినేషన్ల సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్ఠంగా నాలుగుసెట్ల నామినేషన్లు వేయవచ్చు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయకూడదు.

## ఢిల్లీలో పెరిగిన కాలుష్యం..స్కూళ్లు మూసివేత

(మొదటి పేజీ తరువాయి) పాఠశాలలు రాబోయే 2 రోజుల పాటు మూసివేయబడతాయి' అని తెలిపారు. నేషనల్ క్యాపిటల్ రీజియన్, పరిసర ప్రాంతాలలో ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా, నవంబర్ 3, 4 తేదీల్లో అన్ని పాఠశాలల్లో ఆన్‌లైన్ విధానంలో తరగతులు నిర్వహించాలని నిర్ణయిం చారు. అయితే, పాఠశాలలు ఉపాధ్యాయులు, సిబ్బంది కోసం మాత్రం పాఠశాలలు తెరిచే ఉంటాయని' అధికారులు వెల్లడించారు.

## ఆ నాడు ఇచ్చిన మాటకే గజ్వేల్ నుంచి పోటీ చేస్తున్నా : ఈటల రాజేందర్

(మొదటి పేజీ తరువాయి) ఎన్నికల్లో బీఆర్ఎస్ అధర్మ యుద్ధం చేస్తే ఆ యుద్ధంలో ధర్మం గెలిచిందని.. తాను కూడా గెలిచానన్నారు. ఆనాడు గజ్వేల్‌లో మీ మీద పోటీ చేస్తానని చెప్పిన విధంగానే ఈరోజు మీపై పోటీకి దిగానన్నారు. కేసీఆర్ వేల కోట్లు ఖర్చుపెట్టినా కూడా మీకు స్వచ్ఛందంగా ఓట్లు వేసి గెలిపించుకుంటామని గజ్వేల్ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఈటల పేర్కొన్నారు.

# మొదలైన నామినేషన్ల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి) 21 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని.. అక్టోబర్ 31 వరకు వచ్చిన ఓటుహక్కు దరఖాస్తులను 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని చెప్పారు. 'నోటిఫికేషన్ జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. ఆదివారం మినహా అన్ని రోజుల్లో నామినేషన్ల స్వీకరిస్తాం. ఈనెల 10 తర్వాత ఓటరు స్లిప్పుల పంపిణీ చేపడతాం. ఇప్పటికే 2 వేల పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నాం. ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడతాం. 18 వేల వీల్‌చైర్లు ఏర్పాటు చేస్తాం. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ఈసారి పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు. రాష్ట్రంలో కొత్తగా 9.10 లక్షల మంది యువత ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 10వ తేదీ తర్వాత ఓటర్ల అనుబంధ జాబితా ప్రకటించి ఆ తర్వాత ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు ముందుగానే పంపిణీ చేస్తామని వికాస్?రాజ్ తెలిపారు. 289 కేంద్రాల్లో ఓటర్లు 1500కు పైగా ఉన్నారని.. ఓటర్ల అనుబంధ జాబితా తర్వాత కొన్ని పోలింగ్ కేంద్రాలు పెరుగుతాయని వివరించారు. మొత్తం 205 చెక్ పోస్టులు ఉన్నాయని.. ఇప్పటి వరకు రూ.453 కోట్లకు పైగా సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఈవో తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదుకు ఆధారాలు ఉంటే జిల్లా కమిటీల ద్వారా త్వరగా విడుదల చేయాలని చెప్పామన్న ఆయన.. వీలైనంత వరకు సామాన్యులకు ఇబ్బందులు లేకుండానే మార్గదర్శకాలు ఉన్నాయని వివరించారు. ప్రలోభాలను కట్టడి చేయాలన్నదే ఈసీ ధ్యేయమని.. రెవెన్యూ ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆయా విభాగాలు చర్యలు తీసుకుంటున్నాయని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు. రైతుబంధు విషయమై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదని చెప్పారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై జరిగిన దాడి విషయంలో పోలీసుల నుంచి నివేదిక వచ్చిందని.. అభ్యర్థుల భద్రతపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వికాస్?రాజ్ తెలిపారు. రాష్ట్రానికి 375 కంపెనీల కేంద్ర బలగాలు రానున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో కీలక ఘట్టం నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయదలిచిన అభ్యర్థులు ఈ నెల 10 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. తొలి రోజు అనేక మంది ఇండిపెండెంట్లు నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం తెలంగాణలో నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. నామినేషన్ల స్వీకరణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గంలో ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు ఆదివారం మినహా అన్ని రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు సమర్పించవచ్చు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల పరిశీలన నవంబర్ 13న ఉంటుంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 15. మరో వైపు తొలి రోజు చాలా నియోజకవర్గాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. ఖమ్మం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తుమ్మల నాగేశ్వరరావు ఎటువంటి ఆర్భాటం లేకుండా నామినేషన దాఖలు చేశారు. అటు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పోటీ చేయనున్న కొడంగల్‌లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడ్డి వెంటరాగా, రేవంత్ రెడ్డి తరపున సోదరుడు తిరుపతి రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. వికారాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగుతున్న మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ తొలి రోజే నామినేషన్ వేశారు. మంచి రోజు కావడంతో తొలి నామినేషన్ వేశానని, నవంబర్ 9న బీజేపీ ముఖ్యనేతలతో కలిసి మరో సెట్ నామినేషన్ దాఖలు చేస్తానని నిర్మల్ బీజేపీ అభ్యర్థి మహేశ్వరరెడ్డి ప్రకటించారు. చేవెళ్లలో బీజేపీ అభ్యర్థి రత్నం తరపున ఆయన కుమారుడు రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రం సమర్పించారు. బెల్లంపల్లి, భూపాలపల్లిలోనూ బీజేపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తొలిరోజు పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు నామినేషన్ దాఖలయ్యాయి. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొదటి రోజు భారతీయ జనతా పార్టీ తరఫున నరేష్ కుమార్ కారపూరి నామినేషన్ దాఖలు చేశారు. రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున తమ్మెర మన్మోహన్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున పెరుమాండ్ల వేదభూషణ్‌లు నామినేషన్ దాఖలు చేశారు.

# కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టారా

(మొదటి పేజీ తరువాయి) మీడియా సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కిషన్‌రెడ్డి అధికార బీఆర్ఎస్?పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మేడిగడ్డ ప్రాజెక్ట్?లో ఉత్పన్నమైన లోపాలను వివరిస్తూ.. కేంద్ర బృందం ప్రతిపాదనలను వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టారా అంటూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. కేసీఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. పార్టీ ప్రచారాలను ఉద్ధృతం చేసేలా హైదరాబాద్?లో నిర్వహించిన పార్టీ సమావేశంలో పాల్గొన్న కిషన్ రెడ్డి.. మేడిగడ్డ ప్రాజెక్టు వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన వెంటనే కేంద్ర జల్‌శక్తి శాఖకు తానే ఫిర్యాదు చేశానన్నారు. ప్రజల సొమ్ముతో కడుతున్న ప్రాజెక్టు నాణ్యతను పట్టించుకోకపోతే ఎలా అని ప్రశ్నించిన కిషన్ రెడ్డి.. తాను ఉత్తరం రాసిన వెంటనే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు స్పందించారని తెలిపారు. కేంద్రం నుంచి వెంటనే ఆరుగురు సభ్యుల బృందం వచ్చి మేడిగడ్డను పరిశీలించినట్లు వివరించారు. రాష్ట్రంలో ప్రచారాన్ని ఉద్ధృతం చేసేందుకు హైదరాబాద్‌లో మీడియా సెంటర్‌ను బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్?ఛార్జీ ప్రకాశ్ జావడేకర్ ప్రారంభించారు. రాష్ట్రంలోని బీజేపీ అగ్రనేతలంతా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కేసీఆర్ ఫ్యామిలీ డ్రీమ్ ప్రాజెక్టుగా చెప్పుకునే కాళేశ్వరం.. నేడు తెలంగాణకు గుదిబండగా మారిందని కిషన్?రెడ్డి ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రాజెక్టు కట్టామని చెప్పిన ప్రభుత్వం.. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులు అడిగిన వివరాలు లేవనటం హాస్యాస్పదమన్నారు. కట్టిన నాలుగేళ్లకే పిల్లర్లు కుంగిపోయాయని.. వాటి స్థానంలో కొత్తవి నిర్మించాల్సి ఉందని నిపుణులు చెబుతున్నట్లు బీజేపీ అధ్యక్షుడు వివరించారు. లేదంటే ప్రాజెక్టు పూర్తిగా ధ్వంసమయ్యే అవకాశం ఉందని చెప్పినట్లు తెలిపారు. అయినప్పటికీ దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని ఆక్షేపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కొన్ని ప్రాథమిక వివరాలను రాష్ట్ర ప్రభుత్వాన్ని.. డ్యామ్ సేఫ్టీ అధికారులు అడిగారు. కానీ వాటి వివరాలు లేవని చెబుతున్నారు. ఇది ఇంకా నేరంగా భావించాలి. ఎందుకంటే ఇంత భారీ ప్రాజెక్టుకు కనీస ప్రాథమిక వివరాలు లేకపోవడం ఎంతో దయనీయం. ఈ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుంది. రాగానే కాళేశ్వరంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడతాం. ఇందుకు ఎవరు బాధ్యులైనా.. ముఖ్యమంత్రి ఉన్నా సరే చట్టపరంగా శిక్షించి తీరుతామని అన్నారు. ఇంత జరిగినప్పటికీ సీఎం కేసీఆర్ నోరు మెదపడం లేదని దుయ్యబట్టారు. కేంద్ర బృందం అడిగిన ప్రధానమైన 9 అంశాలపై వివరాలు లేవని అధికారులు చెప్పినట్లు కిషన్?రెడ్డి వివరించారు. ఫౌండేషన్ సరిగా వేయకుండా భారీ ప్రాజెక్టు నిర్మించడం సరికాదన్నారు. ఫౌండేషన్ నిర్మాణం బాధ్యతారహితంగా జరిగిందని కేంద్రబృందం తెల్పినట్లు కిషన్ రెడ్డి వివరించారు. నాణ్యమైన మెటీరియల్ కూడా వాడలేదని డ్యామ్ సేఫ్టీ బృందం చెప్పిందని తెలిపిన కిషన్?రెడ్డి.. సీఎం కేసీఆర్ సూపర్ ఇంజినీర్‌గా మారి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని ఎద్దేవా చేశారు. ఇంజినీర్లను లెక్కచేయకుండా ఇష్టారాజ్యంగా ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినందునే.. ఇవాళ ఈ ఘటన చోటుచేసుకుందని రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కేంద్రబృందం అడిగిన వివరాలను రాష్ట్రం ఎందుకు దాచిపెడుతోందని.. తెలంగాణ ప్రజల జీవితాలతో కేసీఆర్ చెలగాటం ఆడుతున్నారని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

# మందు, డబ్బు లేకుండా ఎన్నికల్లోకి వెళదాం

(మొదటి పేజీ తరువాయి) హైదరాబాద్,నవంబర్3(ఆర్ఎన్ఎ): తెలంగాణ జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చుక్క మందు, డబ్బు లేకుండా వెళదామని అధికార బీఆర్ఎస్ పార్టీతో సహా ఇతర పార్టీలను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కోరారు. విధివిధానాలపై ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళదామని తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పిల్లర్లు కుంగాయి కాబట్టే మేడిగడ్డ బ్యారేజీ జాయింట్‌లో గ్యాప్ పెరిగిందన్నారు. ఒక మీటరు కుంగిందని అధికారులే చెబుతున్నారని.. తప్పించుకోవడానికే కేటీఆర్ ఏవేవో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాము తప్పు చెబుతున్నామంటే.. అఖిలపక్షాన్ని తీసుకెళదామని.. ప్రాజెక్టు కుంగిందో లేదో వాళ్లే చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ నేతలవి లాజిక్ లేని వాదనలని విమర్శించారు. సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. పెన్షన్లు, పక్కా ఇళ్లు లాంటి పథకాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ తాను చేసింది చెప్పుకోలేక కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ వాదనల్లో డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడలేదన్నారు. మైనారిటీలను అన్ని రకాలుగా సంక్షేమంలో భాగస్వాములను చేస్తామని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. పేదలకు విద్యను చేరువ చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన స్కూళ్లలో 6,540 సింగిల్ టీచర్ స్కూళ్లను కేసీఆర్ హయాంలో మూసేశారన్నారు. రైతులకు ఎకరానికి ఏటా 10 వేలు ఇస్తామని 2014లోనే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని.. దాన్నే కాపీ కొట్టి కేసీఆర్ రైతు బంధు పేరుతో ఇస్తున్నారని అన్నారు. తన లోపాలను కప్పిపుచ్చుకునేందుకే పక్క రాష్ట్రాల అంశాన్ని తెరపైకి తెస్తున్నారన్నారు. కాంగ్రెస్ దశాబ్ద పాలన – బీఆర్ఎస్ దశాబ్ద పాలనపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. "మా పార్టీ నుంచి నేను, సీఎల్పీ భట్టి వస్తాం... మిగతా పార్టీల నుంచి ఇద్దరు చొప్పున రండి. చర్చ పెడితే పాలకు పాలు, నీళ్లకు నీళ్లు బయట పడతాయి. ఓటుకు వెల కట్టే సంస్కృతి తెచ్చిందే కేసీఆర్. హైదరాబాద్‌లో ఐటీకి పునాది వేసింది కాంగ్రెస్. హైదరాబాద్‌ను పెట్టుబడి నగరంగా తీర్చిదిద్దుతాం. గంగా నదిలా మూసీని ప్రక్షాళన చేస్తాం. మూసీ రివర్ ఫ్రంట్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసే ప్రణాళిక మా దగ్గర ఉంది. అర్బన్, రూరల్ హైదరాబాద్‌కు కనెక్టివిటీ ఇవ్వనున్నాం. రాచకొండ గుట్టలను తెలంగాణ ఊటీలా అభివృద్ధి చేస్తాం. హైదరాబాద్‌ను ప్రపంచానికే తలమానికంగా మారుస్తాం" అని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. కమ్యూనిస్టులతో పొత్తుల అంశం ఇంకా ముగియలేదని రేవంత్ అన్నారు. పొత్తు అంశంపై తమ సమన్వయ కమిటీ చర్చలు జరుపుతోందన్నారు. ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వమే పెద్ద దళారీగా మారిందని ఆరోపించారు. ధరణిలో అత్యంత పెద్ద దళారులు కేసీఆర్ కుటుంబసభ్యులే అని.. తాము ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత దుఃఖం అంటూ రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA,
Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, *Editor: GOSUKONDA PRUDHVIRAJU*,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in